## ఆర్టీసీ బస్సులో వృద్ధురాలికి గుండెపోటు

### అక్కడికక్కడే మృతి

**కేశంపేట, జూలై 8 ప్రభాతవార్త :** కేశంపేట మండల కేంద్రానికి చెందిన నారని అనసూయమ్మ (63) మంగళవారం షాద్ నగర్ నుండి హైదరాబాద్‌కు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తుండగా మార్గ మధ్యమం కొత్తూరుకు వెళ్ళగానే గుండెపోటుతో మృతి చెందింది. ఈ విషాన్ని అనసూయమ్మ కుమారుడు సుధాకర్ తెలిపాడు. సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. తాను, తన భార్య విజయలక్ష్మి గత కొన్ని రోజులుగా షాద్ నగర్‌లో నివాసం ఉంటున్నామని చెప్పారు. తన తల్లి అనసూయమ్మ గత కొంత కాలంగా తమ దగ్గరే ఉంటోందని చెప్పారు. తన ఆరోగ్యం బాగా లేకపోవడంతో హైదరాబాదులోని ఆసుపత్రికి చూపించేందుకు తీసుకు వెళుతుండగా కొత్తూరు సమీపంలో మార్గమధ్యమంలోనే ఆమెకు చాతిలో నొప్పి వచ్చిందని చెప్పారు. కొత్తూరులో బస్సును ఆపి 108కు సమాచారం ఇవ్వగా 108 సిబ్బంది వచ్చి పరిశీలించి అనసూయమ్మ మృతిచెందని చెప్పారని సుధాకర్ వివరించారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## యాచారం మండలానికి మార్ధశ వస్తుంది

### ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

### రూ.కోటి 89 లక్షల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

**యాచారం, జులై7 , ప్రభాతవార్త :** యాచారం మండలానికి మార్ధశ రానుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం యాచారం మండల పరిధిలోని కొత్తపల్లి, తక్కలపల్లి, నంది వనపర్తి, నజ్దిక్ సింగారం, అయ్యవారిగూడ, యాచారం గ్రామాలలో అభివృద్ధి పనులకు సంబంధించిన 1కోటి 89 లక్షల ప్రారంభోత్స వాల శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై శ్రీకారం చుట్టారు. కొత్తపల్లి గ్రామంలో 24 లక్షల అభివృద్ధి పనులు, తక్కలపల్లి లో 25 అభివృద్ధి పనులు, యాచారం గ్రామంలో 50 లక్షల అభివృద్ధి పనులు, నంది వనపర్తి 36 లక్షల అభివృద్ధి పనులు, నజ్దిక్ సింగారం 44 లక్షల పనులు, అయ్యవారి గూడ ఖమ్మంలో10 లక్షల అభివృద్ధి పనులకు ప్రారంభించారు. గ్రామాలలో ప్రజల మిగతా 4లో

# పదేళ్లుగా నిరీక్షణ



కంకరతేలి ఉన్న చౌడపూర్-వితలాపూర్ రహదారులు

- చౌడపూర్-షాద్‌నగర్ రహదారి దుస్థితి
- అడుగడుగునా భారీ గుంతలు
- వర్షం పడితే చిత్తడి- అదుపు తప్పుతున్న వాహనాలు
- 8 గ్రామాల రైతులకు ఏకైక మార్గం
- రహదారి అవస్థలతో తిరగని ఆర్టీసీ బస్సులు
- మండల కేంద్రం నుంచి షాద్‌నగర్ వెళ్లాలంటే అష్టకష్టాలు
- అత్యవసర పరిస్థితుల్లో మొరాయిస్తున్న అంబులెన్స్‌వాహనాలు
- దశాబ్ద కాలంగా పట్టించుకోని పాలకులు



గ్రామ స్వరాజ్యమే తమ లక్ష్యమని చెబుతున్న పాలకులు గ్రామీణుల కనీస అవసరాలు తీర్చడంలో విఫలమవుతున్నారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి జాతీయ రహదారులను స్మార్ట్‌గా తీసుకొస్తున్నా పల్లె బాటలను గాలికి ఒదిలేస్తున్నారు. గ్రామాలను పట్టణాలతో సమానంగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రులు, ఎమ్మెల్యేలు చేస్తున్న ప్రచారం చాలా చోట్ల ఉత్తుత్తదేనని తేలిపోతోంది. కనీసం అత్యవసర పరిస్థితుల్లో కూడా బాహ్య ప్రపంచంలోకి రావాలంటే నరక యాతన పడుతున్న దాఖలాలు కనిపిస్తున్నాయి. షాద్‌నగర్‌కు సమీపంలో మండల కేంద్రంగా ఉన్న చౌడాపూర్ వాసుల రహదారి కష్టాలపై 'వార్త' ఫోకస్.. 4లో



# ఇక క్షేత్ర స్థాయి విజిట్

- వారానికి రెండు మండలాల్లో పర్యటిస్తా
- ప్రజా సమస్యలపై స్వయంగా అధ్యయనం చేస్తా
- అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు
- అధికారులతో ముఖాముఖీలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**మర్పల్లి జూలై 8, ప్రభార్తవార్త :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులతో ముఖాముఖీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పజ్రల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులు స్వీకరించారు. వీటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు, విద్యుత్ వంటి పలుస మస్యలపై ప్రజల నుండి వినతులు అందాయి.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వారానికి రెండు మండలాలో పర్యటించి ప్రజాసమస్యలను తెలుసుకుం టానన్నారు. వాటిని సత్వరమే పరిష్కరించడమే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు.

**సొంతిల్లు లేదని ఎవరూ బాధ పడకూడదు**

ఇళ్ల స్థలం లేనివారికి డబల్ బెడ్‌రూంలు పంపిణీ చేస్తామన్నారు. నియోజక వర్గంలో ఏ ఒక్కరూ తమకు ఇల్లు లేదని బాధపడ కూడదన్నారు. ప్రతి ఒక్కరికి సొంతిం టి కల నెరవేరుస్తామన్నారు. మిగతా 4లో

### వరకట్న పిశాచికి

# జీవిత ఖైదు

- వికారాబాద్ సెషన్ జడ్జ్ శ్రీనివాస్ రెడ్డి తీర్పు
- వివాహం తర్వాత నుంచి మద్యానికి బానిసైన చంద్రయ్య
- భార్యను శారీరకంగా వేధింపులు
- అదనపు కట్నం తేవాలంటూ హింస
- భర్త వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న కవిత
- కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 8, ప్రభాతవార్త :** అదనపు కట్నం వేధింపులు, వివాహిత హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదుతో పాటు రూ.7 వేలు జరిమాను వికారాబాద్ జిల్లా ప్రిన్సిపల్ డిస్టిక్ అండ్ సెషన్ జడ్జ్ శ్రీనివాస్ రెడ్డి విధించినట్లు వికారాబాద్ జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆవుసుపల్లి గ్రామానికి చెందిన కవిత ను అదే గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల చంద్రయ్యతో 2008 సంవత్సరంలో వివాహం జరిగింది. పెళ్లి సమయంలో కవిత తల్లిదండ్రులు రూ.1 లక్ష నగదు, మూడు తులాల బంగారం, ఇతర వస్తువుల ు కట్నంగా ఇచ్చారు. వివాహం జరిగిన రెండు సంవత్సరాలలో కవిత కాపురం సజావుగా సాగింది.

తదనంతరం కవిత భర్త పిచ్చకుంట్ల చంద్రయ్య మద్యానికి బానిసై కవిత ను మానసికంగా శరీరకంగా వేధించడం మొదలుపెట్టాడు. కవిత తల్లిదండ్రుల వద్ద నుండి అదనంగా రూ.50 వేల కట్నం తీసుకోరాలని వేధించేవాడు. అదే క్రమంలో 03/03/2012 న రాత్రి కూలి పని ముగించుకుని ఇంటికి వచ్చి అదనపు కట్నం ఎందుకు తీసుకురాలేదని కవిత ను చంద్రయ్య తిడుతూ కర్రతో కొట్టాడు. వేధింపులు భరించలేక కవిత ఇంట్లో ఉన్న కిరోసిన్ పోసుకొని నిప్పంటించకుని ఆత్మహత్య చేసుకుంది. అప్పటి ఎస్సై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. వాదోపవాదాలు విన్న వికారాబాద్ జిల్లా ప్రిన్సిపాల్ డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జ్ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం నిందితునికి జీవిత ఖైదు తో పాటు రూ.7 వేలు జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా కృషిచేసిన మొదటి దర్యాప్తు అధికారి రమేష్, రెండవ దర్యాప్తు అధికారి చౌడేశ్వరి, అప్పటి డి.ఎస్.పి సుధాకర్ రెడ్డి, ప్రస్తుతం ధారూర్ మిగతా 4లో

# శంషాబాద్‌లో కిడ్నాప్ కలకలం

**రంగారెడ్డి, జూలై 8, ప్రభాతవార్త :** ఆరు సంవత్సరాల చిన్నారి కీర్తన కిడ్నాప్‌నకు గురైంది. ఈ సంఘటన శంషాబాద్ ఆర్‌జిఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఆలస్యంగా ఫిర్యాదు



కిడ్నాప్ గురైన చిన్నారి కీర్తన

- ఆరేళ్ల చిన్నారి అదృశ్యం
- రైల్వే స్టేషన్ సమీపంలో బాలికతో కల్లుతాగించిన అగంతకురాలు
- తినుబండారం కూడా కొనిస్తానని ఎర
- చిన్నారిని బస్టాండు వరకూ తీసుకెళ్లి నట్లు సిసి కెమారాలో గుర్తించిన పోలీసులు
- మూడు బృందాలుగా గాలింపు చర్యలు

అందడంతో కేసు నమోదు చేసిన పోలీసులు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి చిన్నారి కోసం గాలిస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ ఇన్స్పెక్టర్ బాలరాజు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ సమీపంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన క్యాతమోని రమేష్ అతని భార్య లక్ష్మమ్మలు వారి పెద్ద కుమార్తె కీర్తన (6), చిన్న కుమార్తె (3)తో కలిసి ట్రైన్‌లో శంషాబాద్ వచ్చారు. ఈనెల మిగతా 4లో



షాబాద్‌లో ఆర్ఎంపీ క్లినిక్‌లను సీజ్ చేస్తున్న వైద్య ఆరోగ్య అధికారులు

### నకిలీ ఆర్ఎంపిల

# ఆటకట్టు

- అర్హత లేకుండా నిర్వహిస్తున్న క్లినిక్‌లు సీజ్
- డిప్యూటీ డిఎంహెచ్‌వో నాగేంద్ర బాబు ఆకస్మిక తనిఖీలు
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడొద్దని హెచ్చరిక

**షాబాద్, జులై 8, ప్రభాతవార్త :** అర్హత లేకు క్లినిక్‌లు నిర్వహిస్తున్న వారిపై వైద్యాధి కారులు చర్యలు చేపట్టారు. షాబాద్ మండల కేంద్రంలో మంగళవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగేంద్ర బాబు ఆధ్వర్యంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న క్లినిక్లను సీజ్ చేశారు. అనంతరం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. షాబాద్‌లో నిర్వహిస్తున్న క్లినిక్ లపై తమకు ఫిర్యాదులు వచ్చాయి అన్నారు. వాటిని తనిఖీ చేసేందుకు వెళ్లగా, అప్పటికే వారు క్లినిక్లను మూసివేసి వెళ్లడంతో ఉన్నత అధికారుల ఆదేశానుసారం క్లినిక్లను యధాతథంగా సీజ్ మిగతా 4లో

# బోడుప్పల్ దళిత కుటుంబాల్లో వెలుగులు

- 60 మంది సాగు భూములకు లైన్ క్లియర్
- హక్కు పత్రాలు అందించిన అధికారులు, కాంగ్రెస్ నేతలు
- గామ స్థాయి నుంచి నగరంగా తీర్చిదిద్దామన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 8, ప్రభాతవార్త :** బోడుప్పల్ దళితుల కుటుంబాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెలుగులు నింపారని, ల్యాండ్ పూలింగ్ ద్వారా ఆర్థిక ప్రగతికి మార్గం సుగమం చేశారని, సిఎం కార్యాలయం నుంచి మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు ఉత్తర్వులు జారీ చేశారని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. మంగళ వారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఛాంబర్‌లో





కలెక్టర్ మనుచౌదరిని కలిసి దళితుల భూములకు సంబంధించి పత్రాన్ని అందజేసిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి

కలెక్టర్ మనుచౌదరిని దళితుల భూములకు సంబంధించి ఉత్తర్వు పత్రాన్ని బాధిత దళిత రైతులతో కలిసి అందజేశారు. దీనిలో అదే విధంగా ఆయనతో పాటు మాజీ మిగతా 4లో





బిఎల్వోల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్, ఈఆర్ఓ సుదీర్‌కుమార్, తహశీల్దార్ శ్రీనివాస్ తదితరులు

### క్షుణ్ణంగా పరిశీలించాకే

# ఓటర్ల జాబితా సవరణ

### అడిషనల్ కలెక్టర్, ఏఈఆర్ఓ సుదీర్‌కుమార్ ఆదేశం

**కోట్‌పల్లి, జూలై 8, ప్రభాతవార్త ;** రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకే పకడ్బందిగా బాధ్యతలు నిర్వర్తించాలని అడిషనల్ కలెక్టర్, ఈఆర్ఓ సుదీర్‌కుమార్ అన్నారు. మంగళవారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీఎల్వోలు, సిబ్బందికి నిబంధనలు నిర్వహణ తీరుపై అవగాహనతో కూడిన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం అదేశాల మేరకు దేశవ్యాప్తా బూత్‌స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. మండలంలో బూత్ స్థాయి అధికారులకు సూపర్‌వైజార్‌లకు, మాస్టర్ ట్రైనర్లుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఫామ్ 6, ఫామ్ 7, ఫామ్ 8ల విచారణ, నివేదిక సమర్పించడం, బూత్ లెవల్ అధికారి యాప్ వాడకం, ఓటర్లు జాబితా శుద్దీకరణపై అవగాహన కల్పించామన్నారు. అనంతరం తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ. ఓటరు జాబితా సవరణలో బిఎల్వోలు జాగ్రత్తలు తీసుకోవాలని క్షేత్రస్థాయి పరిశీలన అనంతరమే నూతన ఓటరు నమోదు, సవరణ, తొలగింపు, బదిలీ, ఫోటో మార్పిడి తదితర చేపట్టాలన్నారు. వచ్చే ఫారాలు ఒకే వ్యక్తి పెద్ద మొత్తంలో ఇచ్చే ఫారాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. నిస్పక్షపాతంగా బాధ్యతాయుతంగా ,పారదర్శకంగా విధులు నిర్వహించాలని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో ఎంపీడీఓ డ్యానియెల్, మండల విద్యాధికారి చంద్రప్ప, డిప్యూటీ తహశీల్దార్ యూనుస్, ఆర్ఐ బాగ్యలక్ష్మి, బిఎల్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# తాండూరుకు ఏది అడిగినా ఇస్తా

- దేవాలయ అభివృద్ధికి కృషిచేస్తా
- ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి

**పెద్దేముల్, జులై 8, ప్రభాతవార్త :** శ్రీ చెన్నకేవశవస్వామి దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండలం గాజీపూర్‌లోని చెన్నకేశవస్వామి ఆలయ నిర్మాణ అభివృద్ధికి చేయూత నివ్వాలని మాజీ డిఎల్‌డిఏ చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి, తదితరులు కోరగా స్పందించిన మహేందర్‌రెడ్డి రూ. 5 లక్షల నిధులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నిధులతో ముందుగా దేవాలయ పరిసరాల్లో సీసీ రోడ్లు నిర్మాంచుకోవాలని అన్నారు. మిగతా అభివృద్ధి పనుల కోసం అవసరమైన నిధులు మరో దఫా సమాకూరుస్తానని హమీ ఇచ్చారు. తాండూరు ప్రజల కోసం ఎవరు ఏది అడిగిన ఇవ్వడానికి సిద్దంగా ఉన్నానని, గతంలో గ్రామాల



ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేస్తున్న మహేందర్‌రెడ్డి

అభివృద్ధికి ఎన్నో నిధులు ఇచ్చామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవికుమార్, మాజీ కోఆప్షన్ సభ్యులు నసీర్, నాయకులు మహిపాల్‌రెడ్డి, పి.శ్రీనివాస్‌రెడ్డి, పి,విష్ణువర్ధన్‌రెడ్డి, బురుజుకాడి బిచ్చన్న, బుద్దారం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

### కోటి మందిని కోటీశ్వరులను

# చేయడమే లక్ష్యం

- మహిళా శక్తి సంబరాల్లో అధికారుల దిశా నిర్దేశం

**కొడంగల్, జూలై 8 ప్రభాతవార్త :** మహి ళా మహిళా సమాఖ్య కార్యాలయంలో మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని మండల మహిళా కార్యాలయంలె మహిళా శక్తి సంబరాల సమావేశం నిర్వహించారు. సమావేశంలో వీఓఎలు, బీఓ ఓబీఎస్ సీసీలు, ఏపీఎం వెంకన్న, మండల మహిళా సమాఖ్య అద్యక్షురాలు అంగడిరైచూర్ అంజమ్మ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించిన అంశాల్లో ప్రధానంగా గ్రామాల్లో సంఘాలలో లేని మహిళలను గుర్తించి కొత్త సంఘాల్లో చేర్పించడం, మిగతా 4లో

# వైఎస్సార్ చేసిన సేవలు మరువలేం

### జయంతి వేడుకల్లో కాంగ్రెస్ నేతల నివాళి

**షాద్‌నగర్, జులై 8, ప్రభాతవార్త :** దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు భగవంతుడితో సమానంగా ఆరాధిస్తారని, మాటతప్పని ప్రజా నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణ కూడలిలో పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య నేతృత్వంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ రాజకీయ దురంధరుడు డాక్టర్ వైయస్ఆర్ అని, ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రమాణస్వీకారం చేయగానే ఎల్బీ స్టేడియంలో ప్రజా సమక్షంలో ఉచిత కరెంటు దస్త్రంపై తొలి సంతకం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. పల్లెలకు వైద్యాన్ని చేరువచేసి ప్రజల ప్రాణాలను రక్షించిన గొప్ప నాయకుడని, ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యాన్ని అందించిన ఘనత ఆయనదని కొనియాడారు. వైయస్ఆర్ పాలనలో పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు లభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్



పట్టణ కూడలిలో వైయస్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే శంకర్

బాబర్, మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, నాయకులు కృష్ణారెడ్డి, బాలరాజ్ గౌడ్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక స్థాయిలోనే విద్యపై మక్కువ పెంచుకోవాలి



**కుల్కచర్ల,జులై 8, ప్రభాతవార్త :** విద్యార్థులు ప్రాథమిక స్థాయిలోనే విద్యపై మక్కువపెంచుకోవాలని ఆవిధంగా ఉపాధ్యాయులు విద్యార్థుల ు తీర్చిదిద్దాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుడాల వెంకటేష్ అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని చెల్లాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బిజెపి మండల ఉపాధ్యక్షుడు కొండ ఆంజనేయులు 62 మంది విద్యార్థిని విద్యార్థులకు టై, బెల్టుల ను అందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బిజెపి పార్టీ మండల ముఖ్య నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లల అభివృద్ధి కోసం మేము సైతం సహకారం అందిస్తామని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ కలిగి ఉన్నత ప్రతిభ పాటవాళతో ఉన్నతస్థానానికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలు ఆనంద్ కుమార్‌తో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలునాటినీరుపోశారు. స్థానిక గ్రామానికి చెందిన ఉపాధ్యక్షులు కొండ ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు సహకారం అందించడం సంతోషంగా ఉందని ఆవరణలోని మొక్కలు సైతం ఏపుగా పెరిగేలా సంరక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెల్లాపూర్ గ్రామ బిజెపి నాయకులు మాజీ ఉపసర్పంచ్ పర్వతాపురం వెంకటేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బోధిని భీమయ్య, పర్వతాపురం కృష్ణయ్య, మండల ఉపాధ్యక్షుడు వెన్న చేడు రాజు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్ పనులకు శ్రీకారం..

**నందిగామ జులై8 ప్రభాతవార్త.** నందిగామ మండల కేంద్రంలో మంగళవారం బెడ్‌రూమ్ ఇళ్ల కోసం మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ పనులకు ఏకకవిత శ్రీకారం చుట్టారు. అంతకుముందు మహానేత, దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ జయంతి వేడుకలను నిర్వహించి ఆ మహానేతకు నివాళులర్పించారు. ఈవేడుకల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, కాంగ్రెస్ నేత జిల్లెల్ల బాల్ రెడ్డి, షాద్నగర్ ఏఎంసి డైరెక్టర్ సి నర్సింలు, నందిగామ మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, డైరెక్టర్ కుందారం వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు ఎండి గని, సుక్య నాయక్, ఆకుల జ్ఞానేశ్వర్, బొమ్మగల నర్సింలు, బి కృష్ణారెడ్డి, బీ జంగయ్య గౌడ్, సుధాకర్ రెడ్డి, పిట్టల రాములు, సి కృష్ణ గౌడ్, ఎర్రగారి రమేష్, పబ్బతి కర్ణాకర్, గంగిశెట్టి శ్రీశైలం, బాలరాజ్, అంతయ్య, కేశమోని రామ చంద్రి, ఉన్నారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్ నిర్మాణ పనులకు భూమి పూజ

**జులై 8 ప్రభాతవార్త** సమాజ సేవలో అడ్వకేట్ కోడి చర్ల శ్రీనివాస్ ముందుకు సాగుతున్నారు. గొంతు తడుపుదామన్న గుక్కెడు మంచినీళ్లు దొరక్క తాగునీటి కోసం తల్లడిల్లుతున్న సమయంలో మానవతా దృక్పథం తో ముందుకు వచ్చి రూ.58000 వేలు ఖర్చుచేసి తాగునీటి ఫిల్టర్లను మరమ్మతులు చేయించి త్రాగునీరు అందించారు. నందిగామ మండలం నర్సప్ప గూడ గ్రామంలో మంచినీటి ఫిల్టర్ చెడిపోయి నాలుగు రోజులు కావస్తున్న ఎవరు పట్టించుకోలేదు. ప్రజల ఆకలి దప్పులు చూసి తట్టుకోలేక ఫిల్టర్ మరమ్మతులు చేయించారు. ఊరి ప్రజలకు మంచినీరు అందించి మనసున్న మహారాజుగా వెలుగుందుతున్న అడ్వకేట్ శ్రీనివాస్ ను గ్రామస్తులు అభినందించారు.

## రుణాలు పొంది అభివృద్ధి సాధించాలి

**కుల్కచర్ల, జులై 8, ప్రభాతవార్త :** సెర్ప్ సంస్థ నుండి మహిళాభివృద్ధి కోసం కుటుంబ రక్షణ కోసం ఎన్నో రుణాలు అందజేయబడుతున్నాయని ఏపీఎం శోభ అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనంలో సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి ఆదేశాల మేరకు ఈనెల 12వ తేదీ నుండి 18 వ తేదీ వరకు శ్రీ శక్తి సంబరాలు జరుగుతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి మండల స్థాయిలో గ్రామ సంఘం నుండి అధ్యక్షురాలు కార్యదర్శి కోశాధికారి, సిపిలు వివోఏలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బ్యాంకు లింకేజీ, శ్రీనిధి, సిఐఎఫ్, ద్వారా రుణాలు తీసుకొని వివిధ రకాల జీవనోపాదుల ు రూపొందించుకొని ప్రతి కుటుంబం ఏ విధంగా అభివృద్ధి చెందుతున్నారని ఆమె అడిగి తెలుసుకున్నారు. . ఈ కార్యక్రమంలో వివిధ మహిళా గ్రామ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, సీసీలు, వివోఏలు, వివిధ మహిళ సంఘాల సభ్యురాల్లు పాల్గొన్నారు.

## అనుమానాస్పదస్థితిలో చెరువులో మృతదేహం లభ్యం

**ఘట్‌కేసర్, జులై 8, ప్రభాతవార్త:** అనుమానాస్పదస్థితిలో చెరువులో పడి ఒసెక్యూరిటీ గార్డు మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్ ముషీరాబాద్ ముగ్గుబస్తీకి చెందిన వడ్లూరి లింగం (45) మృతదేహం ఎదులాబాద్ లక్ష్మినారాయణ చెరువులో పోలీసులు కనుగొన్నారు. లింగం గత 6 నెలలుగా ఓంశ్రీసాయి సెక్యూరిటీ సర్వీసెస్ ఎజెన్సీ ద్వారా బిఎన్ అపార్ట్‌మెంట్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. అతని భార్య శారద, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కాగా లింగంకు మద్యం తాగే అలవాటు ఉండటంతో తరచుగా ఇంట్లో, కాలనీవాళ్లతో గొడవ పడుతుండేవాడని తెలిపారు. చిన్న విషయానికి అనుమానపడుతుండేవాడని, తనకు ఎవరో చేతబడి చేశారని పూజలు చేయించుకోవడానికి వెళ్లే వాడని ఈక్రమంలో ఈనెల 6న మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఎవరికో ఫోన్ చేసి వస్తున్నానని చెప్పి డ్యూటీ వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. ఉదయం ఇంటికి రాకపోవడంతో సెక్యూరిటీ సంస్థకు ఫోన్ చేసి అడుగగా లింగం డ్యూటీకి రాలేదని చెప్పారని ఆతర్వాత మధ్యాహ్నం లింగం పెద్దకూతురు మనీషాకు ఫోన్ చేసి ఒక ఫోటో పంపించగా లింగంగా గుర్తించారు. ఎజెన్సీకి ఫోన్ చేయగా చెరువులో శవం దొరికిందని తెలిపారు.

## క్షయ వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం

**దౌల్తాబాద్,జులై 8,ప్రభాతవార్త:**

క్షయ వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం అని దౌల్తాబాద్ పిహెచ్‌సి వైద్యాధికారిని డాక్టర్ అమూల్య ప్రియదర్శిని అన్నారు . వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యా సేవలు అందించడం జరుగుతుందని అన్నారు.

మంగళ వారంరోజు దౌల్తాబాద్ మండలంబాలంపేట్ గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో పిహెచ్‌సి వైద్యాధి కారిని డా.అమూల్య ప్రియదర్శిని ఆధ్వర్యంలో టిబి ముక్త భారత్ అభియాన్ లో భాగంగా వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది.

ఈ క్యాంపులో 150 మందిని పరీక్షించగా 18మంది క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారికి కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపి ఎక్స్‌రే పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు.

సూపర్‌వైజర్‌రఫీ, ఎంఎల్‌హెచ్‌పి మంజుల,ఎస్‌టిఎస్ రాహత్, ఎల్‌టి శ్రీధర్, ఎఎన్ఎంలు తిరుపతమ్మ, అనిత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

General Public hereby call upon you that my clientHAFSA ANSARI W/O. MOHD HAMED ALI, Resident of Asifnagar, Hyderabad,intends to Sell the propertyof the open plot nos.41,42,and 43, land admeasuring 836 Sq.yds, or 698.97 Sq.mtrs, in Survey Nos. 1413/A&1413/AA, situated at Nadigama Village & GP, Kothur Mandal, Mahbubnagar Dist Erstwhile, now Nadigama Mandal, Rangareddy Dist,TG,(having through Regd.Gift Settlement deed doct.no.1407/2016, dt: 20-02-2016, regd.at Joint Sub-Registrar Shadnagar), to purchaser/vendee and executed a sale under mutual consent on white paper in favour vendee i.e.,MOHD SAMAD S/O. SYED SAYEED AHMED, Resident of Tolichowki, Hyderabad, for valid sale consideration amountand the vendee has paid part sale consideration amount, due to some unavailable circumstances the sale agreement has been cancelled with mutual consent and I have repaid the received part sale consideration amount to the vendee and executed a cancellation for sale on Non-Judicial Stamp paper, this is to inform the general public and all concern that I have declared that the property is free from all encumbrances and today onwards the vendee is not having any rights, claims over the property, if anybody have objection in this regard, please contact below said address.

Sd/- POTHAMSHETTY NAGESH, M. RAJITHA
Advocates
H.No.3-5-385, Flat No.G-1, Omsree RK Enclave, Vittalwadi, Narayanaguda, Hyderabad-29.
Cell:9885317896


# తాటి చెట్లను నరకడం హేయమైన చర్య: ఎంపి ఈటల రాజేందర్



**ఘట్‌కేసర్‌రూరల్, జులై8, ప్రభాతవార్త:** కల్లు గీత కార్మికుల జీవనాధారమైన తాటి చెట్లను నరకడం హేయమైన చర్యయని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గీత కార్మికులకు జరిగిన అన్యాయానికి న్యాయం జరిగేంతవరకు కార్మికులకు అండగా ఉంటామని ఎంపీ అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని కొర్రెముల పరిధిలో ఓ రియల్ వ్యాపారి ఉన్న పళంగా తాటి చెట్లను నరికివేయడంతో గత నాలుగు రోజులుగా గీత కార్మికులు నిరవధిక రిలే నిరహార దీక్షలు చేపట్టడంతో మంగళవారం కార్మికులకు మద్దతుగా సంఘటన స్థలికి విచ్చేసి మద్దతు తెలిపారు. గీత కార్మికులు అక్కడే రిలే నిరహార దీక్ష చేపట్టి వంటవార్పు చేసి నిరసన వ్యక్తం చేశవారు. సంఘటన స్థలాన్ని బీజేపీ నాయకులతో పాటు కాంగ్రెస్ నాయకులు మేడ్చల్ నియోజకవర్గ ఇంఛార్జీ తోటకూర వజ్రేశ్ యాదవ్, బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల మహేశ్ గౌడ్‌లు విచ్చేసి కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీ ఈటల మాట్లాడుతూ ఇటీవల కాలంలో తాటి చెట్ల నరికివేత విరివిగా జరుగుతుండటంతో గౌడ వృత్తివారిలో తీవ్ర ఆందోళన తీవ్రమైందని అన్నారు. బెల్టుషాపులు వచ్చినప్పటి నుండి కల్లుగీత కార్మికుల జీవనాధారం క్రమంగా తగ్గుముఖం పడుతుందని అన్నారు. ఇప్పుడు రియల్ ఏస్టేట్ పేరు మీద చెట్లు నరకడంతో ఈ వృత్తి పూర్తిగా అంతరించిపోయే ప్రమాదముందని అన్నారు. భూమి మీదే కావచ్చు కానీ చెట్టు గీత కార్మికులదని అన్నారు. అన్నం పేట్టే చెట్టును నరకడం అంటే అది బ్రతుకుతో నడిచే సంబంధం ఉందని అన్నారు. తాటి చెట్టు ఎక్కేవారు వ్యాపారరీత్యా కాదుతమకుటుంబం బతికించేందుకే ప్రాణాలతో పోరాడుతున్నారని అన్నారు. అధికారులతో మాట్లాడి నరికిన చెట్లను ప్రత్యామ్నయంగా నాటించడం, ప్రభుత్వభూమి ఐదెకరాలు కేటాయించే విధంగా తనవంతు కృషి చేస్తానని అన్నారు. పెద్ద వాళ్లకు హైదరాబాదు చుట్టూ పక్కల భూములు ఆదాయ మూలాలుగా మారాయి. వాళ్లను ప్రశ్నించేవారు ఉండరు. గౌడవృత్తికి జీవనాధారం పోతే నమ్మకమైన భవిష్యత్తు ఎలాయని ఈటల ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

**వెంచర్ల అభివృద్ధిపేరిటగీత కార్మికుల పొట్ట కొట్టొద్దు: వజ్రేశ్ యాదవ్**

గీత కార్మికులు చేపట్టిన రిలే నిరహార దీక్ష శిబిరాన్ని మంగళవారం అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గ ఇంఛార్జీ తోటకూర వజ్రేశ్ యాదవ్ సందర్శించి కార్మికులకు సంఘీభావం ప్రకటించారు. రియల్ వ్యాపారం

## రిలే నిరహార దీక్ష వద్ద వంటవార్పు చేసి నిరసన వ్యక్తం చేసిన గీత కార్మికులు



పేరిట గీత కార్మికుల జీవితాలతో ఆడుకోవద్దని అన్నారు. హెచ్ఎండీఏ లే అవుట్ చేస్తున్నా నిర్వహకులు కొర్రెముల గీత కార్మిక సంఘానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా 85 తాటి చెట్లను కూల్చడం దారుణమని అన్నారు. కార్మికులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీతో పాటు మాజీ ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి, బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల మహేశ్ గౌడ్, బీజేపీ రాష్ట్ర ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, పంజాల శ్రావణ్ గౌడ్, పల్లె బిక్షపతి గౌడ్, కాంగ్రెస్ నాయకులు బొక్కా ప్రభాకర్ రెడ్డి, పల్లె బిక్షపతి గౌడ్, అనిల్ గౌడ్, గీత కార్మిక సంఘం అధ్యక్షుడు కట్టా దర్శన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బైరు పాండు గౌడ్, మాజీ ఎంపీటీసీ బుర్రా వెంకటేశ్ గౌడ్, మాజీ సర్పంచ్ పసుమాల కృష్ణ, ఒరుగంటి వెంకటేశ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రవి గౌడ్, గీత కార్మిక సంఘం నాయకులు, కార్మిక సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు

**కోట్‌పల్లి, జులై 8,ప్రభాతవార్త;**



మహిళలకు ఆర్థికఅభివృద్ధి చెందేందుకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పింస్తుందని ఏపీయం శివయ్య అన్నారు. మంగళవారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో మహిళా శక్తి సంబరాలు కార్యక్రమం మహిళ సమైఖ్య అధ్యక్షురాలు అద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళాలు తమ కాళ్లపై తాము నిలబడేలా ఆర్థికంగా ఉండేలా ప్రభుత్వం ఎంతో ప్రోత్సహిస్తుంద న్నారు. ఈ ఏడాది మహిళా స్వయం సంఘాల ఇందిరా మహిళా శక్తికి భారీగా నిధులు వెచ్చించడం జరిగిందన్నారు. బ్యాంకు రుణాలు స్వయం సహాయక సంఘాలకు లింకేజ్ చేయడం జరిగిందన్నారు అదే విధంగా మార్కెటింగ్, ప్రాసెసింగ్ సెంటర్లు, అలాగే మహిళ సమాఖ్యలతో తెలంగాణ ఆర్టీసీలో బస్సులు కూడా అద్దెకు తీసుకొని రవాణా రంగం ద్వారా ఆదాయం సమకురేలా ప్రోత్సహిస్తుందన్నారు. మహిళలకు సోలార్ ప్లాంట్ ద్వారా కూడా ఆదాయం సమకూరేలా ప్రోత్సహిస్తుందని అదే విధంగా మహిళలకు ఉచితంగా టైలర్ శిక్షణ, ప్రభుత్వ స్కూల్ యూనిఫామ్స్ స్టిచింగ్ కుడా అవకాశం కల్పించిందన్నారు. మహిళలకు పెట్రోల్ బంకులు, మహిళ శక్తి క్యాంటిన్, పౌల్ట్రీ మదర్ యూనిట్లు, ప్రోత్సహకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

మండలంలో ఇప్పటికి వరకు మహిళలకు బ్యాంకు లింకేజీ ద్వారా 125,శాతం సాదించడం జరిగిందన్నారు. అదే విధంగా డ్వాక్రా సంఘంలో లేని వారికి కుడా నూతనంగా సంఘాలలో చేర్పించడం జరిగిందని అయన పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో మండల మహిళ సంఘం అధ్యక్షురాలు వసంత, సీసీలు గణేష్, బీమ్లానాయక్, సంజీవ్‌కుమార్, హన్మంత్‌రెడ్డి, అంబుజ, సునీత, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు,

# పేద ప్రజల ఆరాధ్య దైవం డాక్టర్ వైఎస్ఆర్

**కడ్తాల్, జులై 8, ప్రభాత వార్త :**



జనహృదయ నేత, మన ప్రియతమ దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి సందర్భంగా కడ్తాల్ మండల్ కేంద్రంలోని మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో వారి సేవలను గుర్తు చేసుకుంటూ తమ ఆశయాలను కొనసాగించాలని కోరుతూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, అమనగల్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి గార్లు మాట్లాడుతూ డా.వైఎస్ఆర్ గారు పేదల ఆశాజ్యోతి, తెలుగు ప్రజల ఆరాధ్య నాయకుడని కొనియాడారు. 108 అంబులెన్స్, ఆరోగ్యశ్రీ, రెండు రూపాయలకే కిలో బియ్యం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, అసరా పెన్షన్లు, రైతుల రుణామాఫీ, మైనార్టీలకు 4 రిజర్వేషన్లు మరియు మరెన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన నాయకుడని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ విప్లవం తీసుకొచ్చి అనుక్షణం పేదల సంక్షేమం కోసమే ఆరాటపడే నాయకుడు అని అన్నారు. ప్రజల గుండెల్లో ఎప్పుడు చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారని అన్నారు. ఈకార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, మార్కెట్ డైరెక్టర్ నరేష్, సీనియర్ట్ నాయకులు లక్ష్మయ్య, జహంగీర్ అలీ, సత్యం యాదవ్, యాదయ్య గౌడ్, బాలరాజు, లక్ష్మణ్ నాయక్, రామకృష్ణ, లకృతి నాయక్, జవహర్, బిక్షపతి, శ్రీను, మల్లయ్య, నరేందర్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, కల్వకుర్తి అసెంబ్లీ ఉపాధ్యక్షులు షాబుద్దీన్, మండల అధ్యక్షులు బోస్ రవి, స్టాలిన్, భానుకిరణ్, రమేష్, మల్లేష్, తులసి రామ్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి కాపాడాలి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జులై8) :** ప్రభుత్వ భూములు, భూదాన్ భూములు అన్యాక్రాంతమవ ుతున్నాయని, కబ్జాదారుల నుండి వాటిని కాపాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం పెన్షనర్స్ హాల్‌లో జరిగిన సీపీఐ ఫరూఖ్‌నగర్ మండల 6వ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ప్రభుత్వ భూములు, భూదాన్ భూములు, అసైన్డ్ భూములు వేలాది ఎకరాలు ఉన్నాయని, ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడంతో భూకబ్జాదారులు యధేచ్ఛగా ఆ భూములను ఆక్రమించి కోట్ల రూపాయలు దండుకుంటున్నారని విమర్శించారు. సీపీఐ వంద సంవత్సరాల శతజయంతి ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేఖ విధానాలను నిరసిస్తూ ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా భూపోరాటాలు నిర్వహించి ఇండ్ల స్థలాలు లేని పేదలకు గుడిసెలు వేయించి భూ పోరాటం నిర్వహిస్తామన్నారు. ఈ మహాసహాలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య, చంద్రబాబు, గోవింద్ నాయక్, రమేష్, రాజు, శంకర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల కార్యదర్శిగా లింగం నాయక్, సహాయ కార్యదర్శిగా పవన్ చౌహాన్, రమేష్‌తో పాటు 9 మంది కార్యవర్గం, 20 మందితో కౌన్సిల్ సభ్యులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పాలమాకుల జంగయ్య తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**వికారాబాద్, జులై 8, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మద్గుల్ చిట్టంపల్లికి చెందిన ఎలుక యాదయ్య(30) వికారాబాద్లో మొబైల్ దుకాణం నడిపిస్తూ జీవనం కొనసాగించేవాడు. రోజు మాదిరిగానే సోమవారం రాత్రి పని ముగించుకొని ఇంటికి ద్విచక్ర వాహనంపై బయలు దేరాడు. వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లి చౌరస్తా సమీపంలో అతి వేగంతో ఎదురుగా వస్తున్న లారీ యాదయ్య బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యాదయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. గాయాలైన యాదయ్య చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతునికి భార్య, 8 నెలల పాప ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## లయన్స్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాల పంపిణీ

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జులై8:** లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్‌నగర్ అధ్యక్షుడురాంచందరన ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్నారం గ్రామ ప్రైమరీ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో అస మానతలు తొలుగుతాయని, దేశాభివృద్ధి, వ్యక్తి అభివృద్ధి తరగతి గదిలోనే నిర్మించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు వంశీ, క్లబ్ సభ్యులు మల్చలం మురళీ, గిరిబాబు, బాల బ్రహ్మాచారి, బీజేపీ నాయకులు వినోద్ నాయక్, శివశంకర్, బొక్క కృష్ణ, శ్రీను పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్లక్ష్యానికి కారణం మీరుకాదా..?

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు కాంగ్రెస్ నాయకులు కౌంటర్**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జులై8):**



కాంగ్రెస్ పార్టీలను కొత్త బిచ్చగాళ్లు అంటూ మాట్లాడుతున్న షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఆయనతో సహా పార్టీలో ఉన్న నాయకులు పాత బిచ్చగాళ్ల జాబితాలోకి వస్తారా..? అంటూ కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. మీ గురించి గొప్పలు.. అవతలి వాళ్ల గురించి విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. షాద్‌నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, నాయకులు రఘుమారెడ్డి స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఐదు లిఫ్టులు పూర్తయితే మరి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ఎందుకు పూర్తి చేయలేకపోయారని, కేసీఆర్‌ఆర్ కుర్చీ వేయించుకొని మరీ లక్ష్మీదేవిపల్లి ప్రజెక్టు పనులు పూర్తి చేస్తానని, లక్ష్మీదేవిపల్లి పనులు పూర్తి చేయకపోతే ఓట్లు అడగనని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అబద్ధాలు ఆడారని విమర్శించారు. లక్ష్మీదేవిపల్లిపై గొంతుచించుకొని అప్పటి ప్రతిపక్షాలు పాదయాత్రలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్రత్యక్ష, పరోక్ష ఆందోళనలు చేపట్టి పదేళ్లు ఎమ్మెల్యేగా పనిచేసి ఒక్కరోజు కూడా ప్రజెక్టు పనుల ప్రారంభోత్సవం కోసం పనిచేయని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కాంగ్రెస్ నాయకులను కొత్త బిచ్చగాళ్లు అంటుంటే నవ్వొస్తుందని దెప్పి పొడిచారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం గత పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని, కేవలం 40 శాతం పనులు పూర్తి చేసి మొత్తం చేశామని డప్పు కొట్టుకుంటున్నారని విమర్శించారు. మిషన్ భగీరథ పేరుతో సగం సగం పనులు చేసి పైపుల లీకేజీతో నీటిని వృధా చేసి గొప్పలు చెప్పుకోవడం బీఆర్ఎస్‌కే చెల్లిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే మిషన్ భగీరథను పూర్తిస్థాయిలో అమలు చేయగలిగిందని, ఇప్పటికీ బీఆర్ఎస్ వదిలేసిన పలు కాలనీలకు నీళ్ల ఇస్తున్నామని పేర్కొన్నారు. చెరువులను బాగు చేస్తామని మిషన్ కాకతీయ పేరు పెట్టి నాయకులు ఎంత మింగారో అందరికీ తెలుసని ఆరోపించారు. బీఆర్ఎస్ చేసిన పనులకు కాంగ్రెస్ నాయకులు టెంకాయలు కొడుతుందని విమర్శించడం హాస్యాస్పదమన్నారు. ఎన్నికల కోసం హడావిడిగా శంకుస్థాపనలు చేసి వెళ్లిపోతే వాటిని నిధులు మంజూరు చేయించి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పనులు చేస్తున్నారని, నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న అంజయ్య యాదవ్ వదిలేసిన చాలా పనులను ఇప్పుడు తమ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూర్తి చేస్తున్నారని అన్నారు. అనవసరంగా కాంగ్రెస్‌పై లేనిపోని విమర్శలు చేస్తూ నోరు పారేసుకుంటే సహించేది లేదని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ను కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు.

## ఉజ్వల భవిష్యత్తుకోసం ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

**పూడూరు, జులై 8,ప్రభారవార్త ;** విద్యార్థుల ఉజ్వలభవిష్యత్తుకోసం ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రధానో పాధ్యాయులు ఖాజా మోహినొద్దీన్ అన్నారు. మంగళవారం పూడూరు మండలం పరిధిలోని అగ్గిడి చిట్టంపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు క్రీడా దుస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో నైపుణ్యాలు వెలికితీయడమే కాకుండా సమాజంలో ఎలా మెలగాలో తెలియజేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షనపొందిన ఉపాధ్యాయులు ఉంటారని ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా బోధించే సామర్థ్యం వారిలో ఉంటుందని వివరించారు. క్రీడా దుస్తువులకు ఆర్థికసహాయం అందించిన కాట్న ప్రవీణ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎపిపిసి చైర్మన్ అమృతమ్మ, మాజీ సర్పంచ్ నవీన్, అంగన్‌వాడీ కార్యకర్తలు, పలువురు గ్రామస్తులుపాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనకు సమయాన్ని కేటాయించాలి

**పూడూరు, జులై8, ప్రభారవార్త ;** ఆధ్యాత్మిక చింతనకు ప్రతిఒక్కరు కొంత సమయాన్ని కేటాయించాలని మండల బిఆర్ఎస్‌పార్టీ ఉపాధ్యక్షులు రాయీస్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్ అనుబంధగ్రామం బార్లావుపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి మంగళవారం రూ.51వేల విరాలాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామాల్లోదేవాలయాలుఉండడంవల్ల ప్రశాంత మైన వాతావరణం ఉండే అవకాశంఉందన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి ,శంకర్,తమాషారెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేయూతతో బంగారు బాట

**కడ్తాల్, జులై 8, ప్రభాత వార్త :** కడ్తాల్ మండలం మైసిగండి ఆశ్రమ పాఠశాలలో స్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్ శిబీది డాక్టర్ కిరణ్ గారితో కలిసి హాస్టల్లో పరిసరాలు పరిశీలించి విద్యార్థుల ఆరోగ్య సమస్యలు తెలుసుకొనివారితో కలిసి భోజనం చేయడం జరిగింది . ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ హాస్టల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు డైట్‌చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచడం పెంచడం వలన విద్యార్థిని విద్యార్థులులు వారి తల్లిదండ్రులు చాలా సంతోషంగా ఉన్నారని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమం లో జవహర్ లాల్ నాయక్,హీరాసింగ్‌నాయక్‌తులసిరాం నాయక్, రాము నాయక్,వార్డెన్ బాలరాజ్, హెడ్ మాస్టర్ పాపయ్య, టీచర్లు భగవతి, సరిత, నహీమోద్దీన్,సంతోష్‌కుమార్ వెంకటయ్య,సురేష్,శ్రీశైలం,మంజుల హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే అవసరం

**షాబాద్, జులై 8,ప్రభాతవార్త:** విద్యార్థులకు ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమని ఎం జెపిటీబిసిడబ్లూఆర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శివరంజిని అన్నారు. 12వ సౌత్ ఇండియా నేషనల్ చాంపియన్షిప్ పోటీల్లో సెలక్ట్ కావడంతో ప్రిన్సిపాల్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆత్మరక్షణకు కంటే ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటుక్రీడల్లోకూడా రాణించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల ంరమ్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## భూమిని ఆక్రమించిన రియల్టర్ లపై చర్యలు తీసుకోవాలి

**ధారూరు, జులై 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామ పరిధిలోని పోతుల వాగు, అటవీ భూమిని ఆక్రమించిన జయ రెడ్డి లింగారెడ్డి లపై చర్యలు తీసుకోవాలని వికారాబాద్ బిజెపి అసెంబ్లీ కోఆర్డినేటర్ దిశా కమిటీ సభ్యులు వడ్ల నందు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి అటవీ, రెవె న్యూ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా కోటపల్లి కెనాల్‌ను ధ్వంసం చేసినందుకు వాల్టా చట్టం 2002 కింద కేసు నమోదు చేయాలని కోరారు.

## కొడంగల్‌లో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

**కొడంగల్, జులై 8ప్రభాతవార్త:**కొడంగల్‌లో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని అఖిలపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం వారు స్థానిక తహశీల్దార్ విజయ్‌కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్‌లో ఆధార్ సెంటర్ ఒక్కటే ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంద ులకు గురవుతున్నారని అన్నారు. ఇందుకుగాను కొడంగల్‌లో మరో ఆధార్ సెంటర్‌నుఏర్పాటు చేయాలని తహశీల్దార్‌కు అందించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. కాగాఈవిషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళనున్నట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులుకృష్ణయాదవ్, రమేష్‌బాబు, అసీఫ్‌ఖాన్, శంకర్ నాయక్, టీ.శేఖర్, బషీర్‌అహ్మద్, ఎండి. నవాజ్, ఎస్బీ. గుల్షన్ ఉన్నారు.

## డ్వాక్రా సంఘాలకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం

**కొందుర్గు, ప్రభాతవార్త, జులై8 :** డ్వాక్రా స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఏపీఎం జయమాలిని అన్నారు.. డ్వాక్రా సంఘాల మహిళలు ప్రభుత్వం ఇస్తున్న రుణాలను తీసుకొని తమకు తోచిన వ్యాపారాలను చేసి కుటుంబాలను అభివృద్ధి చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సంబరాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎ.కృష్ణారెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు భారతమ్మ, ప్రధాన కార్యదర్శి వీరమణితో పాటు సమాఖ్య సిబ్బంది, వీబీకేలు, గ్రామ సంఘాల లీడర్లు, పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో వ్యక్తికి తీవ్రగాయాలు

**పెద్దే ముల్, జులై 8, ప్రభాత వార్త:** పెద్దే ముల్ మండలంలోని నాగులపల్లిలో కుక్కలు దాడులు చేయడం వల్ల పలువురు గాయాల పాలవు తున్నారు. సుమారు 70 నుంచి 80 కుక్కలు గ్రామంలో స్వైరవిహారం చేయడం వల గ్రామస్థులు భయందోళలనకు గురవ ుతున్నారు. నాగులపల్లి గ్రామానికిచెందిన కుర్వ కిష్టప్ప పై మంగళవారం కుక్కలు దాడి



చేయడంతో తీవ్రగాయాల పాలయ్యాడు. చికిత్స కోసం తాండూరు ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్య చికిత్స కోసం వైద్యులు హైదరాబాద్‌కు రెఫర్ చేశారు. గతంలో కూడా సుమారు 8 నుంచి 10 వరకు కుక్కలు గుంపుగా ఏర్పడి యండి, రహీమ్‌కు చెందిన 5 మేకలను చంపితినడం జరిగిందని బాధితులు పేర్కొన్నారు. అంతేగాకుండా నబిసాబ్, అబ్బుల్‌కు చెందిన మేకలను కూడా చంపి తిన్నాయని అన్నారు. గ్రామ వీధుల్లో ఎక్కడ చేసిన కుక్కల గుంపు కనబడటంతో ఎప్పుడు ఎవరిపైన దాడిచేస్తాయోనని గ్రామస్థులుబిక్కుబిక్కు మంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రజల ప్రాణాలకు ముప్పుగా ఉన్నకుక్కలను అరికట్టెందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులువిజ్ఞప్తి చేస్తున్నారు.

## బోడుప్పల్ దళితుల జీవితాల్లో వెలుగులు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి కూడ పాల్గొని దళితుల భూములకు హక్కు పత్రాలను అందజేయాలని వారు కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుంచి బోడుప్పల్‌లో దళితుల 60కుటుంబాలకు సంబంధించి సమస్య ఉన్నట్లు, దీన్ని సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి దళితులలో వెలుగులు నింపాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బోడుప్పల్‌లోని సర్వేనెంబరు 63/2నుంచి 63/25లోని 336ఎకరాల భూమి నాడు సాగు చేసుకుని జీవనం సాగించేందుకు ఇందిరమ్మ భూములు పంపిణీ చేయటం జరిగిందన్నారు. గ్రామంగా ఉన్న బోడుప్పల్ ప్రస్తుతం నగరం మారి కార్పొరేషన్‌గా రూపాంతరం చెందినట్లు ఆయన వివరించారు. అయితే వ్యవసాయం చేసే వీలు లేనందున సదరు దళితుల భూములు ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ ద్వారా ఎకరానికి 600గజాల చొప్పున ఇచ్చేలా ప్రభుత్వం చెప్పటంతో ఆ దళిత రైతులు స్వచ్ఛందంగా ఒప్పుకోవటం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ద్వారానే మా రైతుల కుటుంబాలు ఆర్థిక ప్రగతి సాధిస్తాయని వజ్రేశ్‌యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. బాధిత దళిత రైతులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ మనుచౌదరిని కలవటం జరిగిందన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలతో మరో పదిహేను రోజుల్లో ఆ ప్రతి రైతుకు భూ యజమాన్యం హక్కులకు సంబంధించిన పత్రాలు అందిస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు మహేశ్‌గౌడ్, మాజీ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, బి బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్‌గౌడ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రాపోలు ఉపేందర్, మాజీకార్పొరేటర్ బీరల నరసింహా, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరాల జంగయ్య, దానగళ్ల యాదగిరి, రాపోలు రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఆర్ఎంపిల ఆట కట్టు

(మొదటి పేజీ తరువాయి)

దేశామన్నారు. క్లినిక్‌లో నిర్వహించే డాక్టర్లు తమ అర్హత పత్రా లను, ఇతర అనుమతుల పత్రాలను జిల్లా వైద్యాధికారికి సమర్పించి వారి అనుమతులతో క్లినిక్లను నిర్వహించుకోవాలని తెలిపారు. నిబం ధనలకు విరుద్ధంగా ఎవరైనా క్లినిక్లు నిర్వహిస్తే, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు సైతం అర్హత లేని డాక్టర్ వద్దకు వైద్య సేవలకు వెళ్లి, ఇబ్బందులు పడవద్దని సూచిం చారు. అలాగే షాబాద్ ప్రభుత్వ ప్రాథమిక ఆసు పత్రిలో డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కోటి మందిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

మధ్యంతరంగా ఆగిపోయిన సంఘాలను గుర్తించి వాటిని పునరుద్ధరించడం తదితర అంశాలపై మహిళా సంఘాల మహిళలకు వివరించారు. అలాగే మహిళా వృద్ధాప్య సంఘాలను ఏర్పాటు చేయడంతో పాటు కిశోర బాలికల మహిళా సంఘాల ఏర్పాటు చేయడం అనంతరం అన్ని సంఘాలకు బ్యాంకు రుణాలు అందించడంపై అవగాహన కల్పించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,రుణాలపై అవగాహన కల్పించారు.అలాగే ఇన్సరెన్స్,ఇన్సూరెన్స్ ప్రమాద భీమా తదితర అంశాలపై అవగాహన కల్పించారు.మహిళా క్యాంటిన్ న్యూ ఎంటర్ప్రైజెస్ అవగాహన కల్పించి ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలపై మహిళా సంఘాల మహిళలకు వివరించారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వ ధ్యేయంలో మహిళలు అందరూ భాగస్వాములై ఆర్థికంగా పురోగతి సాధించాలని తెలిపారు.అనంతరం అన్ని అంశాలను కిందిస్థాయిలో బుధవారం గ్రామస్థాయిలో చిన్న సంఘాల సమావేశంలో అవగాహన కల్పించి సంబరాలు జరుపుకోవాలని ఏపీఎం వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## వరకట్న పిశాచికి జీవిత ఖైదు

(మొదటి పేజీ తరువాయి)

సీఐ, ఎస్సై అనిల్, కోర్టు కానిస్టేబుల్ శంకర్, వీరన్న లను జిల్లా ఎస్పీ అభినందించారు. బాధితురాలి న్యాయం జరిగిందని మహిళపై జరిగే హింస పట్ల చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని ఈ సందర్భంగా ఎస్పి స్పష్టం చేశారు.

## యాచారం మండలానికి మహర్దశ వస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎంతమంది ఇప్పటి వరకు నిర్మాణం చేపట్టారు ఎంతమంది పెండింగ్ లో ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వాలు ఏళ్ల తరబడి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదని ఇచ్చిన అవకాశాన్ని లబ్ధిదారులు సకాలంలో పిల్ల నిర్మాణం చేపట్టి సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు వస్తుందని దిగులు చెందవలదని హామీ ఇచ్చారు. విద్యుత్ అధికారులు 200 యూనిట్లకు తక్కువ వినియోగించుకున్న వారందరూ బిల్లులు చెల్లించరాదని విద్యుత్ అధికారులు 200 యూనిట్లకు తక్కువ ఉన్నవారిని మినహాయింపు ఇవ్వాలని సూచన చేశారు. రేషన్ కార్డులు అర్హులందరికీ ప్రభుత్వం అందిస్తుందని గత కొన్నేళ్లుగా ఇవ్వని రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,ఈసీ శేఖర్ గౌడ్,బి.యస్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు కంబాలపల్లి ఉదయశ్రీ, దూస రమేష్,గంగ లచ్చి రామ్ నాయక్, బందె రాజశేఖర్ రెడ్డి,చిర శేఖర్,మాజీ ఎంపీటీసీలు లక్ష్మీపతి గౌడ్, గడల మాధవి మల్లేష్ ,మొకె శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ నాయకులు జోగిరెడ్డి, లక్కీ , రాజీ గిరి రెడ్డి,ఎంపీడీ డైరెక్టర్ మస్కు నరసింహ, మేడిద వెంకట్ రెడ్డి, పరికుప్పల సుధాకర్, కొండాపురం కృష్ణ, నక్క మహేందర్ యాదవ్, నేరెళ్ల శ్రీశైలం, ముచ్చర్ల యాదగిరి వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాగారం కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి

## పేదల అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు

**కీసర, జులై 8, ప్రభాతవార్త :** నిరుపేదల అభివృద్ధి కోసం వార్డులలో తిరిగితే తప్పేంటని, అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదని నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం నాగారంలోని ఎంవైఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చేత కాక మాపై లేనిపోని ఆరోపణలు చేస్తూ అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదని బిజేపి నాయకుల్లారా ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు.ఈ నెల 7వ తేదీన మున్సిపాలిటీలోని 14వ వార్డులో సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో కాలనీ వాసుల ఆహ్వానం మేరకు కాంగ్రెస్ నాయకులం అక్కడికి వెళ్లామని,ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా కమీషనర్ అక్కడికి వచ్చారని అనుకోకుండా అక్కడ కలుసుకున్నామని వాస్తవం తెలుసుకోకుండా మాపై దుష్ప్రచారం చేయడం సరికాదని విమర్శించారు.పదేళ్లలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి 18 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మాపై లేనిపోని నిందలు వేస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే మున్సిపల్ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చామని కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక బిజేపి నాయకులు మాపై నిందలు వేస్తున్నారని అన్నారు.బిజేపి నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, పంగ హరిబాబు, సుమిత్ర సురేష్, ర్యాల ప్రియాంక, అనిల్‌యాదవ్, మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్,16వ వార్డు ఇంఛార్జి వేణుగోపాల్, నాయకులు ప్రవీణ్ యాదవ్,శ్రీ రాంనగర్ జనరల్ సెక్రటరీ శ్రీకాంత్, రాంపల్లి డబుల్ బెడ్‌రూం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాద్‌రెడ్డి,యాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లుగా నిరీక్షణ

**పరిగి, జులై 8, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా, చౌడపూర్ మండలం లోని వివిధ గ్రామాల నుంచి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి వెళ్లాలన్నా... హైదరాబాద్ నగరం నుంచి స్వగ్రామాలకు రావాలన్నా... విఠలాపూర్ నుండి చౌడాపూర్ మండల కేంద్రం వరకు దాదాపు నాలుగు కిలోమీటర్లు వాహనదారులు, ప్రయాణికులు నరకయాతన అనుభవించాల్సిందే. పదేళ్లయినా.. ప్రభుత్వాలు మారినా.. ప్రజల ఆకాంక్షలు తీరేదెన్నడో... రహదారికి మోక్షంఎప్పుడోనని ప్రజలు వేచి చూడాల్సిన పరిస్థితి కొనసాగుతూనే ఉంది... చౌడపూర్ మండల కేంద్రం నుంచి షాద్నగర్, హైదరాబాద్ నగరాలకు వెళ్లాలంటే ఈ దారినే ఎంచుకోక తప్పదు. నిత్యం విద్యార్థులు,రైతులు, ఉద్యోగులు వారి సొంత పనుల నిమిత్తం రోజువారీగా ప్రయాణం చేస్తున్నారు.. ప్రయాణికులు అనారోగ్యాలకు గురవుతున్నా.. వాహనచోదకుల కీళ్లు విరుగుతున్నా.. వాహనాల మరమ్మతులకు వేల ఖర్చులు వెచ్చిస్తున్నా ప్రయాణం తప్పట్లేదని, రోడ్డుకు పట్టిన గ్రహణం వీడాలని, రహదారి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు అధికారులను,నేతలనూ కోరుతున్నారు.. వర్షాలు పడితే మరింత చిత్తడి చౌడపూర్ మండల కేంద్రం నుంచి విఠలాపూర్ వెళ్లే రహదారి పూర్తిగా గజానికి ఓ గుంత, కంకర తేలి ఉండడంతో వర్షాలు పడితే చిత్తడిగా మారుతుంది.. చౌడపూర్ అనుబంధ గ్రామం హన్మయ్య పల్లె గ్రామానికి వెళ్లే చెరువు కట్టపై వర్షాలు పడితే గుంతల్లో నీళ్లు నిలిచి, వాహనాలు అదుపుతప్పే ప్రమాద పరిస్థితులు ఉన్నాయి.. మండల కేంద్రంలో ప్రతి బుధవారం జరిగే సంతకు ఈ రహదారి గుండానే దాదాపు 8 గ్రామాల రైతులు వారు పండించిన కూరగాయలను విక్రయించడానికి మోటార్ సైకిల్లలో, ప్రైవేటు వాహనాలలో ప్రయాణిస్తూ రైతులు ఇబ్బంది పడుతున్నారు.. షాద్ నగర్ వైపు వెళ్లాలంటే బస్సు లేదు.



మరమ్మతులు లేని వెంకటాపూర్ గేట్ నుండి కొత్తపల్లి తాండకు వెళ్లే రోడ్డు

చౌడపూర్ నుండి చౌదరిగూడెం, లాల్ పహాడ్ మీదుగా షాద్నగర్, వైపు వెళ్లాలంటే మండల కేంద్రం నుంచి ఎలాంటి బస్సు సౌకర్యాలు లేవు. కొన్ని నెలల కిందట షాద్నగర్ డిపోకు చెందిన బస్సు రాకపోకలు జరిగినప్పటికీ, రహదారితో ఇబ్బందులు ఉన్నాయని నిలిపివేశారంటూ విమర్శలు వినిపించాయి... ప్రభుత్వం అన్ని గ్రామాలకు బస్సు ప్రయాణాలను కల్పించినా... షాద్నగర్ వైపు వెళ్లే బస్సు లేకపోవడంతో విద్యార్థులకు, ఉద్యోగులకు, మహిళలకూ ప్రైవేట్ వాహనాలే దిక్కయ్యాయి.. విఠలాపూర్, బురెడ్డిపల్లి, హన్మయపల్లి గ్రామాల ప్రజలకు అత్యవసర పరిస్థితులలో అంబులెన్స్ చేరుకోవడానికి కూడా అరగంట సమయం పట్టేలా రహదారి ఉంది. వెంటనే రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని నేతలను, అధికారులను స్థానికులు కోరుతున్నారు. మక్త వెంకటాపూర్ నుండి కొత్తపల్లి తాండ రహదారికి మరమ్మతులు కరువు చౌడపూర్ మండలం ఏర్పాటుకు ముందు మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్నటువంటి కొత్తపల్లి తండా వరకు బీటీ రోడ్డును నిర్మించారు. కాలక్రమేన దాదాపు రెండు కిలోమీటర్ల మేర గుంతలు, కంకరతేలి రహదారి పూర్తిగా విచ్ఛిన్నమైంది. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని వాహనచోదకులు, ప్రయాణికులు వాపోతున్నారు..

### ప్రతిపాదనలు పంపాం: డి.ఇ ఉమేష్

చౌడపూర్ నుండి విఠలాపూర్ వరకు పంచాయతీరాజ్ శాఖ నుంచి రహదారి ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామన్నారు. అయితే చౌడపూర్ గ్రామం నుంచి రెండు కిలోమీటర్ల మేర అనుమతులు ఉన్నాయని, 3.7 మీటర్ల వెడల్పు, 80 లక్షల వ్యయంతో టెండర్లు పిలిచామని, టెండర్లు కూడా పూర్తయ్యాయని తెలిపారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

### మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకుంటాం డి.ఇ.ఇ, సురేందర్

మక్త వెంకటాపూర్ నుండి కొత్తపల్లి తండా వరకు గల రహదారి మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకుంటామని, చౌడపూర్ నుండి నవాబ్ పేట్ వరకు ఏడు మీటర్ల వెడల్పుతో బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. అలాగే మండల కేంద్రం నుంచి లాల్ పహాడ్ వరకు కూడా రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలను పంపామని, అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

# వైఎస్ఆర్ గొప్ప ప్రజా నాయకుడు

### టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ రియాజ్



తట్టెపల్లిలో వైఎస్ఆర్‌కు నివాళులు అర్పిస్తున్న నాయకులు

**పెద్దేముల్, జులై 8, ప్రభాతవార్త :** మాజీ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గొప్ప ప్రజానాయకుడని టీపీసీసీ మైనార్టీ కన్వీవర్ యండి.రియాజ్ అన్నారు. మంగళవారం వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకొని పెద్దేముల్ మండలం తట్టెపల్లి చౌరాస్తాలోని వైఎస్ విగ్రహానికి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొండపురం గోపాల్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని గుర్తుచేశారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసం పావలవడ్డీ రుణాలు, రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు తదితర పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాలలో సుస్థిర సంపాదించుకున్నారని అన్నారు. పేద ప్రజానికి వైఎస్ఆర్ చేసిన సేవలు మరువలేనివని, ఆయన యుగం స్వర్ణయుగమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సిములు, జగన్, హన్మంతు, విద్యాకర్, బాబా హుస్సేన్, హాజీ పటేల్, కే.పండరి, ఫారుక్, నాజర్ పటేల్, రింజినాయక్, జహీర్, ఎర్రవల్లి బిచ్చప్ప, రాములు తదితరులు పాల్గొన్నారు.

### కీసరలో నేతల నివాళి

**కీసర, జులై 8, ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజశైఖర్‌రెడ్డి సేవలు మరువలేవని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈగ శ్వేత రాజు ముదిరాజు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని గాంధీ భవన్‌లో రాజశేఖర్‌రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడూ నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు పరిచారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### షాబాద్ మండల కేంద్రంలో

**షాబాద్, జులై 8, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను మంగళవారం షాబాద్ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పేద ప్రజలు రైతుల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని పలువురు నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంజీవరెడ్డి, సోలిపేట మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు గుండాల అశోక్, మల్లేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల స్వామి, ఎండి అన్వర్,గౌరీశ్వర్ ముదిరాజ్ , శేఖర్, ఆంజనేయులు, జంగయ్య, మహమ్మద్ అహ్మద్ జానీ, మల్లేష్, శ్రీనివాస్, అంజయ్య, సందీప్, రమేష్, మహేష్ ,సదానందం, మహేందర్ రెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు.

### శామీర్‌పేటలో

**శామీర్‌పేట, జులై 8, ప్రభాతవార్త :** ఉమ్మడి రాష్ట్ర మాజీ సిఎం,స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం మండల కేంద్రమైన శామీర్‌పేటలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైఎస్ఆర్ జయంతి కార్యక్రమం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ సిఎం వైఎస్ఆర్ సేవలను పలువురు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు జి.బాల్‌రాజ్‌గౌడ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుంకి రమేశ్, మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, మండల కాంగ్రెస్ నాయకులు కె.కృష్ణారెడ్డి, తుంకి మల్లేశ్, వంగ నర్సింహ్మారెడ్డి, ఎం.సుదాకర్‌రెడ్డి, ఆర్.శ్రీనివాస్, ఎం.అంజనేయులు, వి.సంజీవరెడ్డి, బి.ప్రభాకర్, యాదగిరి, శ్రీకాంత్‌గౌడ్, ఎండి అఫ్జల్‌ఖాన్, రమేశ్, రాజు, లాల్, శ్రీనివాస్, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**మేడ్చల్, జులై 8. ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను



మేడ్చల్ చెక్‌పోస్టులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మేడ్చల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ చెక్‌పోస్టులోని ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేద ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువలేనివని, ప్రతి నాయకుడు ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రమణారెడ్డి, నాయకులు వర్ధారెడ్డి, మల్లేష్ గౌడ్, సత్యనారాయణ, రాహుల్, రాజు, శివ శంకర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేష్, మాజీ కౌన్సిలర్లు మహేష్, స్వామి యాదవ్, రాకేష్, శ్రీకాంత్, ఆరీష్, మధు, రఘుపతిరెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ప్రకాష్‌రెడ్డి, నాగభూషణం, రంజిత్, మురళీ గౌడ్, రాజు గౌడ్, పాషా, నరేందర్, రాజశేఖర్‌రెడ్డి, శివకుమార్, చంద్రయ్య గౌడ్, రంజిత్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భోజన నాణ్యతపై అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ ఆరా

**బొంరాస్‌పేట్, జులై 8, ప్రభాతవార్త :** ప్రభుత్వ నిబంధనల మేరకు మెనూ ప్రకారం నాణ్యతగా మధ్యాహ్న భోజన పథకం అమలవుతుందా... భోజనం ఎలా ఉందని.. మధ్యాహ్న భోజన పథకం తీరు తెన్నుల ం విద్యార్థులతో జిల్లా అదనపు కలెక్టరన లింగ్యా నాయక్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. మంగళవారం మండల తహశీల్దార్ పద్మావతితో పాటు మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల తో మాట్లాడారు.

మెనూ ప్రకారం రోజూ మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నారా... నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా అని నేరుగా అడిగి తెలుసుకున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మెనూ ప్రకారమే మధ్యాహ్న భోజన పథకం పాఠశాలలో అమలువుతున్నదని విద్యార్థులు అదనపు కలెక్టర్ కు




విద్యార్థులతో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

తెలియజేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి ఉజ్వల భవిష్యత్ కై బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం పట్ల అదనపు కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇందులో మధ్యాహ్న భోజన పథకం ఇంచార్జీ బాకారం చంద్ర శేఖర్, బాకారం మల్లయ్య, ఎంపిఓ రవి నాయక్ ఉన్నారు.

## శంషాబాద్‌లో చిన్నారి కిడ్నాప్ కలకలం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న కల్లు దుకాణం వద్ద కొద్దిసేపు ఆగి కల్లు సేవించారు. ఆ సమయంలో అక్కడ ఓ గుర్తు తెలియని మరో మహిళ కల్లు తాగుతూ కనిపించింది. ఆడుకుంటూ ఆమె దగ్గరకు వెళ్లింది. ఆ చిన్నారి చేత కల్లు తాగించిన ఆ మహిళ తినడానికి ఏదైనా ఇప్పిస్తాను అని ఆశ పెట్టి బయటకు తీసుకెళ్లింది. పది నిమిషాల తర్వాత కూడా చిన్నారి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనతో బయట పరిసరాల్లో తమ కుమార్తె కీర్తన కనిపించలేదు. కీర్తన బంధువు అయిన సలామెరకు సాయంతో శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు సీసీ కెమెరాలు ఆధారంగా ఆ మహిళ ఆ చూకీ కోసం గాలించారు. కల్లు దుకాణం నుంచి శంషాబాద్ బస్టాండ్ వరకు ఆ చిన్నారిని తీసకెళ్లినట్టు గుర్తించారు. ఆ తర్వాత ఆమె ఎక్కడికి వెళ్ళింది అనే విషయం కనిపెట్టడానికి మూడు పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు ఇనిస్పెక్టర్ బాలరాజు తెలిపారు. త్వరలోనే కేసును ఛేదిస్తామని వివరించారు.

## ఇక క్షేత్ర స్థాయి విజిట్

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలో అన్ని ప్రాజెక్టులను సుందరీకరణ చేసి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. కోట్‌పల్లి మండలం కోట్‌పల్లి ప్రాజెక్టుకు రూ.90 కోట్లు మంజూరు అయ్యాయని చెప్పారు.

### పారిశ్రామిక వాడలతో యువతకు ఉపాధి

మండలంలోని ఘణాపూర్, కల్‌ఖోడలో ప్రభుత్వ భూములను సేకరించి పారిశామ్రక వాడలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ పభ్రుత్వ ఆయాంలో ఒక వైపు సంక్షేమం, మరోవైపు అభివద్ధి సమ భాగాలుగా అందిస్తామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేవిధంగా కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యకమ్రంలో పార్టీ అధ్యక్షుడు తుమ్మల సురేష్, జిల్లా ఉపాధ్యాక్షులు రవిందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ వై.మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశ్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్-2 అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు రాములుయాదవ్, శంకరయ్యగౌడ్, రామేశ్వర్, నాగేష్, చంద్రన్న, సురేష్, యూత్ ప్రసిడెంట్ జగదీశ్వర్, ఆయా శాఖల అధికారులు, పలు గామ్రాల నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్నికలపై బిఎల్‌ఓలకు అవగాహన సదస్సు

**కేశంపేట జులై 8 ప్రభాతవార్త :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మంగళవారం కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట రైతు వేదికలో బూతు స్థాయి అధికారులకు మరియు సూపర్వైజర్లకు ఎన్నికలు నిర్వహించే విధి విధానాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని 43 మంది బూతు స్థాయి అధికారులు సూపర్వైజర్లు హాజరైనట్లు కేశంపేట తహసిల్దార్ ఆజాం అలీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి డిస్టిక్ మస్టా ట్రైలర్ ఇమ్మానియేల్, ఆర్డిఓ డిప్యూటీ తాసిల్దార్ బాలవర్ధన్, కేశంపేట డిప్యూటీ తహసిల్దార్ గీత, ఆర్ఐ నివేదిత, మరియు బూత్ స్థాయి అధికారులు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## కొత్తపేట గ్రామంలో కరెంటు కష్టాలు తీర్చండి

**కేశంపేట, జులై 8 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో గత కొంతకాలం నుండి రైతులు డీడీలు కట్టిన ట్రాన్స్ఫార్మర్ల మంజూరు చేయడం లేదు, కరెంటు వైర్లు గాలిలో వేలాడుతున్న విషయంలో అలసత్వం వహిస్తున్న స్థానిక విద్యుత్ అధికారుల తీరుపై 21 పేజీల వివరణాత్మక వినతి పత్రం మంగళవారం డివిజనల్ ఇంజనీర్ ని కలిసి వినతి పత్రాన్ని అందివ్వడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన డివిజనల్ ఇంజనీర్ పది రోజులలో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారాని, లైన్మెన్ లేక పడుతున్న అవస్థల గురించి వివరించగా సాధ్యమైనంత త్వరగా అలాట్మెంట్ చేస్తామని చెప్పారని కొత్తపేట తాజా మాజీ సర్పంచ్ కామ్లె కార్ నవీన్ కుమార్, తాజా మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్,నాయకులు జగన్ రెడ్డి, కృష్ణ తెలిపారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**కేశంపేట జులై 8 ప్రభాతవార్త :** కేశంపేట మండల కేంద్రానికి చెందిన నారని అనసూయ మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న కేశంపేటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ రమణ గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా 5000 వేల రూపాయలను అందజేసి సానుభూతి తెలిపారు. ఆర్థిక సహాయాన్ని అందించిన రమణ గౌడ్ కు మృతురాలి కుటుంబ సభ్యులు,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్రాతి రమణ గౌడ్, కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షరాలు జూలపల్లి అనసూయమ్మ, పగడాల ఆంజనేయులు, కోట చందు, సాకలి రాములు, గంజి చంద్రయ్య, నారని శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం ఇంటింట సౌభాగ్యం

### - మాజీ సర్పంచ్ బి.బస్వరాజ్

పెద్దేముల్, జులై 8, ప్రభాతవార్త: ఇందిరమ్మ రాజ్యం ఇంటింట సౌభాగ్యమని నాగులపల్లి మాజీ సర్పంచ్ బి.బస్వరాజ్ అన్నారు. పెద్దేముల్ మండలం నాగులపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారు స్థలాలలో మార్కౌట్ వేసి ప్రోసిడింగ్ పత్రాలను స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బస్వ రాజ్ మాట్లాడుతూ పేదోడి సొంతింటి కల సాకారం కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు. పేదలకు నాడు, నేడు ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందని అన్నారు. పేదలు ఇందిరమ్మ ఇళ్ళు కట్టుకునేందుకు రూ. 5 లక్షలను ప్రభుత్వం ఆర్థిక సహయం చేస్తుందని, అందుకు లబ్దిదారులు ఇట్టి అవకాశాన్ని సద్వినీయోగం చేసుకోవాలని అన్నారు. ప్రజాసంక్షేమం కోసం సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్ రుణమాఫి, ఇందిరమ్మ ఇండ్లు, మహీళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ, 500లకే గ్యాస్ సిలెండర్, ఉచిత కరెంటు, రైతు భరోసా తదితర పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌తోనే సాధ్యమని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్, నాగిరెడ్డి, నందకుమార్, శేఖర్‌రెడ్డి, జే.శ్రీనివాస్, హెచ్,అశోక్, టి,అశోక్,పంచాయతీ కార్యదర్శి మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు పేకాటరాయుళ్ళు అరెస్టు

**పెద్దేముల్, జులై 8, ప్రభాతవార్త:** పేకాట స్థావరంపై దాడి చేసి 5 గురిని పోలీసులు అరెస్టు చేసిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మంగళవారం పెద్దేముల్ మండలం గొట్లపల్లిలోని హనుమాన్ దేవాలయం ఎదురుగా ఉన్న పశువుల పాక పక్కన పేకాట ఆడుతున్న సమాచారం తెలుసుకున్న ఎస్ఐ ప్రశాంత్‌వర్ధన్, సిబ్బంది దాడులు చేసి ఐదుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 7230 స్వాధీనం చేసుకొని కేసునమోదు చేసినట్లు తెలిపారు. ఎక్కడైన పేకాట ఆడితే సమాచారం ఇవ్వాలని, పేకాటరాయుళ్ళపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మంత్రిని కలిసిన నేతలు..చేవెళ్ల, జులై 8, ప్రభాతవార్త: చేవెళ్ల నియోజకవర్గం పాస్టర్ ఫెలోషిప్ కమిటీ నేతలు మంత్రిగా బాధ్యతలు స్వీకరించినందున అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రేవ్. పి. అబ్రహాము, కార్యదర్శి రేవ్. ఎం. ఎం. సామ్యూల్, కమిటీ రాష్ట్ర కార్యదర్శి అయిన గోనె సల్మాన్ రాజ్ ఆధ్వర్యంలో మంత్రిని శాలువాలు పూలమాలలతో సత్కరించారు. సమాధులు కోసం నియోజకవర్గంలోని ఉన్న ఐదు మండలాలకు రెండు ఎకరాలు పొలము, ఒక్క కమిటీ హాల్ ను ప్రభుత్వం నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం డానియల్, వీ డానియల్, ఎం జేమ్స్. వై రమేష్. డి రాజేందర్. సుగుణాకర్. ఎస్ లింగం. పి యాదయ్య. ఏ పీటర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కరంట్ సరఫరా బంద్

**మేడ్చల్, జులై 8. ప్రభాతవార్త :** మేడ్చల్ మండల పరిధిలోని గుండ్లపోచంపల్లి విద్యుత్ ఫీడర్, సీఎంఆర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో నేడు కరంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ గుండ్లపోచంపల్లి ఏఈ విజయ్‌కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కరంట్ వైర్లకు ఆనుకుని ఉన్న చెట్ల కొమ్మలు తొలగిస్తున్నందున నేడు ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నం 1 గంట వరకు సీఎంఆర్ ఫీడర్ పరిధిలోని సీఎంఆర్ కళాశాల, హెచ్‌పీ పెట్రోల్ పంప్, గంగా గోదావరి సీడ్స్, సుతారిగూడ రోడ్డు ఏరియాలో కరంట్ ఉండదని అదే విదంగా నేడు మద్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గుండ్లపోచంపల్లి ఫీడర్‌లోని బీరప్ప గడ్డ, గోల్డెన్ లీఫ్, అయోధ్య చౌరస్తా, స్టెర్లింగ్ హోమ్స్, ఖాజీగూడ, మురళీ కృష్ణ వెంచర్, వెంకటరాజు గోదాం ప్రాంతాల్లో కరంట్ ఉండదని తెలిపాడు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## బిసి ఉద్యోగుల మేడ్చల్ డిపో నూతన కమిటీ ఎన్నిక

**మేడ్చల్, జులై 8. ప్రభాతవార్త :** బీసీ ఉద్యోగుల మేడ్చల్ నూతన కమిటీ సమావేశాన్ని స్థానిక ఫంక్షన్ హల్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ గౌరవ అధ్యక్షుడు పవన్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నిరంజన్ ఆధ్వర్యంలో మేడ్చల్ డిపో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ డిపో కార్యదర్శిగా పి శివకుమార్,



అధ్యక్షుడుగా శ్రీనివాస్, అడ్వైజర్‌గా శ్రీకాంత్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా శ్రీధర్, మధుసూదన్, ప్రచార కార్యదర్శిగా అనంద్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.